05.07_Thur-Tharanam 1-8.qxd 7/4/2024 6:33 PM Page 1




www.tharanam.net

# తరణం

# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శుక్రవారం జులై 05 ,2024**
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుజ్యేష్ఠ మాసం - బహళ పక్షం
తిథి:అమావాస్య తె3.59 వరకువారం:శుక్రవారం (భృగువాసరే)నక్షత్రం:ఆర్ద్ర తె4.31 వరకు
యోగం:వృద్ధి ఉ6.10 వరకుతదుపరి ధృవం తె4.50 వరకుకరణం:చతుష్పాత్ సా4.19 వరకు
తదుపరి నాగవం తె3.59 వరకువర్జ్యం:మ12.48 - 2.25దుర్ముహూర్తము:ఉ8.09 - 9.01 మరల మ12.30 - 1.22అమృతకాలం:సా6.26 - 8.03రాహుకాలం:ఉ10.30 - 12.00యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 260 వైఎస్ఆర్/కడప శుక్రవారం 05 జులై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 260 YSR/KADAPA Friday 05 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ప్రధాని మోదీని కలిసిన టీమిండియా..

దిల్లీ జులై 04 (తరణం బ్యూరో)బార్బడోస్ నుంచి భారత్‌కు తిరిగొచ్చిన టీమిండియా ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యింది. తొలుత ఐటీసీ మౌర్యలో కేక్ కట్ చేసిన ఆటగాళ్లు..అక్కడి నేరుగా ప్రధాని నివాసానికి వెళ్లి మోదీని కలిశారు. తాము గెలిచిన ట్రోఫీని (20 ప్రధానికి అందజేసి.. ఫోటోలు దిగారు. ఆపై ఆటగాళ్లందరిని మోదీ ఆప్యాయంగా పలకరించారు. వరల్డ్‌కప్ గెలిచినందుకు ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. అంతేకాదు.. ఈ టోర్నీలో ప్రయాణం ఎలా సాగింది? ఎదుర్కొన్న సవాళ్లేంటి? ట్రోఫీ గెలిచేందుకు చేసిన కృషి ఏంటి? వంటి వివరాలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. అందరితోనూ కాసేపు ముచ్చటించారు.మొదట హెడ్ కోచ్ (ప్రస్తుతం మాజీ) రాహుల్ ద్రవిడ్‌తో పాటు కెప్టెన్ రోహిత్ శర్మతో ) ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా.. ట్రోఫీ గెలవడంలో ఆటగాళ్లు చేసిన కసరత్తుల గురించి ఆ ఇద్దరు వివరించారు. ముఖ్యంగా.. విరాట్ కోహ్లీ ) ఆడిన కీలక ఇన్నింగ్స్‌తో పాటు సూర్య పట్టిన ప్రతిష్ఠాత్మక క్యాచ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. ఇక పడిలేచిన కెరటంలా ఈ టోర్నీలో హార్దిక్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు కాబట్టి.. ఆ అనుభవాలను అతను మోదీతో షేర్ చేసుకున్నాడు. మిగిలిన ఆటగాళ్లందరూ తమతమ అనుభవాలను, ఫీలింగ్స్‌ని ప్రధానితో పంచుకున్నారు. అనంతరం ఆటగాళ్లతో కలిసి మోదీ అల్పాహారం సేవించారు. ఇందుకు సంబంధించిన వీడియోని ప్రస్తుతం నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది.ఇదిలావుండగా.. దాదాపు 11 ఏళ్ల నిరీక్షణ తర్వాత భారత జట్టు ఐసీసీ ట్రోఫీని కైవసం చేసుకుంది. చివరిసారిగా ఎంఎస్ ధోనీ సారథ్యంతో 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్.. ఇన్నేళ్ల తర్వాత టీ20 వరల్డ్‌కప్ నెగ్గింది. కేవలం




టీ20 వరల్డ్‌కప్‌ను దక్కించుకోవడానికి 17 ఏళ్లు పట్టింది. అందుకే.. భారత్‌లో సంబరాలు అంబరాన్ని అంటాయి. భారతీయ ఆటగాళ్లకు అపూర్వ స్వాగతం లభించింది. ముఖ్యంగా.. విరాట్ కోహ్లీ ఫ్యాన్ ఆ వరల్డ్‌కప్ విజేతగా ఘనస్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులో వస్తుండగానే.. కోహ్లీ కోహ్లీ అంటూ నినాదాలతో విమానాశ్రయాన్ని హోరెత్తించేశారు. ఫైనల్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినందుకే.. కోహ్లీకి ఈ అపూర్వ స్వాగతం లభించింది

# ప్రధాని మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.

. పలు అంశాలపై కీలక చర్చ



దిల్లీ జులై 04. (తరణం బ్యూరో)ప్రధాని మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించిన కీలక అంశాలపై మోదీతో చర్చించారు.కేంద్రబడ్జెట్‌పై కసరత్తు చేస్తున్న సమయంలో తెలంగాణ సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు సీఎం, డిప్యూటీ సీఎం. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ప్రాజెక్టుల కేటాయింపులపై చర్చించినట్లు సమాచారం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకారంపై ప్రధానికి వినతిపత్రం అందజేశారు.ప్రధానితో సమావేశానికి ముందు హోంమంత్రి అమిత్‌షాతో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి భేటీ అయ్యారు. మరోవైపు ఉదయం ప్రధానితో సమావేశమయ్యారు ఏపీ సీఎం చంద్రబాబు. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఇక విభజన సమస్యలపై ఈ నెల 6న ఇద్దరు సీఎంలు భేటీ కానున్నారు. అంతకుముందే ఒకరోజు ఇద్దరు సీఎంలు ప్రధాని, హోంమంత్రిని కలవడంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్ గా మారింది.

# ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ

- రాష్ట్రానికి ఆర్థిక సాయం, ఇతర అంశాలపై చర్చ

దిల్లీ. జులై 04. (తరణం బ్యూరో)ఏపీ సీఎం చంద్రబాబు గురువారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు.విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్తో భేటీ అయిన చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్తో సమావేశం కానున్నారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అవుతారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎస్ నీరభ్ కుమార్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు. ఈ నెల 5న..సీఎం చంద్రబాబు ఈ నెల 5న (శుక్రవారం) ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు జపాన్ రాయబారితో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటారు.తెలంగాణ సీఎం సైతం..అటు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు.



గురువారం మధ్యాహ్నం ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. ఆయనతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులను సైతం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు సహా విభజన హామీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేయనున్నారు. ఈ నెల 6న ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ సందర్భంగా విభజన హామీలు, పెండింగ్ అంశాలు చర్చించనున్న క్రమంలో ఈ అంశాన్ని కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. పీసీసీ చీఫ్ నియామకం సహా, మంత్రివర్గ విస్తరణపైనా ఇరువురు నేతలూ విస్తృతంగా కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరుపుతున్నారు.

# ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానం..

జులై 7న సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం



జార ండ్ జులై 04 (తరణం బ్యూరో) మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వ ఏర్పాటుకు పనులు చకచకా జరిగిపోతున్నాయి. బుధవారమే చంపై సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేసి గవర్నర్‌కు సమర్పించగా..జేఎంఎం చీఫ్ నేడు హేమంత్ సోరెన్ రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఆయనతోపాటు ఇండియా కూటమి నేతలు కూడా ఉన్నారుఈ క్రమంలో రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా జార ండ్ ముక్తి మోర్చా అధ్యక్షుడు హేమంత్ సోరెన్‌ను గవర్నర్ ఆహ్వానించారు. జులై 7న హేమంత్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్నిజేఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియో భట్టాచార్య తెలిపారు. హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఈ ఏడాది జనవరిలో హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అయితే తాజాగా జార ండ్ హైకోర్టు సోరెన్‌కు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈడీ ఆరోపించిన విధంగా నేరానికి పాల్పడలేదు'అని తీర్పు వెలువరించింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు.

# ప్రభుత్వ రికార్డుల దగ్ధంపై పవన్ కల్యాణ్ సీరియస్...

బాధ్యులపై చర్యలకు ఆదేశం

విజయవాడ జులై 04. (తరణం బ్యూరో) కృష్ణా కరకట్టపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను దహనం చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారనే విషయంపై అధికారులను ఆయన ఆరా తీశారు. దగ్ధమైన ఫైల్స్, రికార్డుల వివరాలను తక్షణమే అందించాలని ఆదేశించారు.ప్రభుత్వ రికార్డుల దహనానికి బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పీసీబీ కార్యాలయాల్లో ఫైల్స్, రిపోర్టులు ఏ మేరకు భద్రంగా ఉన్నాయి? భద్రపరిచేందుకు అనుసరిస్తున్న విధానాలు ఏంటో వెల్లడించాలని సూచించారు. ఇక, కరకట్టపై దస్త్రాలను తగులబెట్టిన అంశంపై పూర్తిస్థాయి విచారణకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దస్త్రాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండటాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.విజయవాడలో ప్రభుత్వ రికార్డులను దగ్ధం చేసేందుకు యత్నించిన ఇద్దర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకర్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ చైర్మన్ సమీర్ శర్మ కారు డ్రైవర్ నాగరాజుగా పోలీసులు గుర్తించారు.మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను గుట్టుచప్పుడు కాకుండా ధ్వంసం చేసేందుకు డ్రైవర్ నాగరాజు ప్రయత్నించారు. రామారావు అనే యువకుడితో కలిసి కారులో యనమలకుదురు కట్ట వద్దకు వచ్చిన నాగరాజు.. బస్తాల్లో తీసుకొచ్చిన రికార్డులను తగులబెట్టాడు. ఇది గమనించిన



స్థానికులు అనుమానంతో వారిని నిలదీశారు. దీంతో భయపడిపోయిన నాగరాజు, రామారావు అక్కడి నుంచి కారులో పరారయ్యారు. ఈ ఘటనలో మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన పలు పత్రాలు, హార్డ్ డిస్కులు, లెటర్ హెడ్స్, క్యాసెట్స్ దగ్ధమయ్యాయి.స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పెనమలూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పీసీబీ మాజీ చైర్మన్ సమీర్ శర్మ ఆదేశాల మేరకే తాను పత్రాలు తగులబెట్టినట్లు నాగరాజు వెల్లడించినట్లు తెలుస్తోంది. కాగా, ఈ ఫైల్స్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎందుకు తగులబెట్టారు? అనే దానిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

05.07_Thur-Tharanam 1-8.qxd 7/4/2024 6:33 PM Page 2



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి..

## కలెక్టర్ ఆనంద్



నెల్లూరు జూలై 4(తరణం బ్యూరో )రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయుటలో తన వంతు కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.గురువారం నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా ఓ. ఆనంద్ పదవీ భాధ్యతలు స్వీకరించారు. వేద పండితులు మంత్రోత్సారణలు మధ్య వారి ఆశీర్వాదం అందుకున్నారు.తోలుత జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇంచార్జి డి ఆర్ ఓ పద్మావతి నూతన కలెక్టర్ ఆనంద్ కు స్వాగతం పలికారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ..సర్వీస్ లో మొదటి పోస్టింగ్ సబ్ కలెక్టర్ గా ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు లో పని చేశానని, ప్రస్తుతం కలెక్టర్ గా జిల్లా కు రావడం సంతోషం గా ఉందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించుటలో కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట.జూలై 4 (తరణం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజంపేటలోని ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి 127 వ జయంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం గుడిలో కొలువైన దేవుడు...నెత్తురు మండే యువతకు ఆరాధ్యుడనీ,బ్రిటిష్ సామ్రాజ్యాన్ని హడలెత్తించిన ధీరుడు,తూటాలకు గుండెను ఎదురుపెట్టిన యోధుడు,వందేమాతరాన్ని రణంగా మార్చిన శూరుడు... దేశ ప్రజలకు స్పూర్తి స్వాతంత్ర్య విప్లవ వీరుడన్నారు. భారతదేశ పౌరులందరికీ అల్లూరి సీతారామరాజు జీవితము ఒక ఆదర్శం తన అనుకున్న లక్ష్యం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారి పైన పోరాడిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. పాపయ్య, రైల్వే కోడూరు అసెంబ్లీ కన్వీనర్ గాజుల శ్రీనివాసులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ, బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ.హరి ప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ కార్మికులకు పిల్లలు మంచి విద్య, వసతి సౌకర్యం కల్పించాలి..

## విద్యార్థి సంఘం కార్యదర్శి షఫీ హరన్



నెల్లూరు జూలై 4(తరణం బ్యూరో )కలిచేడు గ్రామ రైతులకు పట్టాలు, మైనింగ్ కార్మికుల పిల్లలకు మంచి విద్య,వసతి సౌకర్యం కల్పంచాలని ఎ.ఐ.ఎస్.ఎ విద్యార్థి సంఘం కార్యదర్శి సర్దార్ షఫీ హరన్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఆయన సైదాపురం మండలంలోని కలిచేడు గ్రామం నుండి నెల్లూరుకు ర్యాలీగా పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా సర్దార్ షఫి హరన్ మాట్లాడుతూ..మైనింగ్ కార్మికులకు మంచి ఆసుపత్రి ఏర్పాటు చేయాలని.ఈ విషయంలో కేంద్రం చొరవ చూపాలని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 20న అరుణాచలం గిరి ప్రదక్షిణ చేయుటకు ప్రత్యేక బస్సులు.

## నిర్వాహకులు రాజేంద్ర.



మదనపల్లి జూలై 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జూలై 20 వ తేది గురు పౌర్ణమి సందర్బంగా అరుణాచలం కు వెళ్ళే భక్తులు సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ చేయుటకు ప్రత్యేక బస్సులు మదనపల్లి పట్టణం నుండి ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు రాజేంద్ర తెలిపారు. ఈ అవకాశాన్ని అరుణాచలేశ్వర శివ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ఇందు కోసం ఒక్కొక్కరు రాకపోకలకు 800 రూపాయలు ఛార్జి చెల్లిస్తేసరిపోతుందన్నారు. అలాగే బస్సు లోని భక్తుల కి ఒక పూట ఉచిత భోజన సౌకర్యం తోపాటు వాటర్ బాటిల్ మరియు ఫ్రూట్స్ అందజేయడం జరుగు తుందన్నారు. ఆధ్యాత్మిక వాతావరణం లో భక్తులు గిరి ప్రదీక్షణ, దైవ పూర్తి చేసుకొని తిరిగి సురక్షితంగా స్వస్థలానికి చేర్చడం జరుగు తుందన్నారు. మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీ శ్రీ రాముల వారి ఆలయం దగ్గర నుండి 20 వ తేది ఉదయం 8 గంటలకు బస్సు బయలు దేరునని పేర్కొన్నారు. 21 వ తేది ఉదయం 6 గంటలకు తిరిగి మదనపల్లి కి చేరుకోవడం జరుగు తుందని వెల్లడించారు. టికెట్లు అవసరమైన వారు రాజేంద్ర సెల్ 8985723376 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# జనసేన నేత అతికారి క్రిష్ణకు నామినేటేడ్ పదవి ఇవ్వాలి

## మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చించ్యాల సత్యనారాయణ రెడ్డి



సిద్ధవటం జూలై 04 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం గ్రామానికి చెందిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని జ్యోతి గ్రామానికి చెందిన సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చించ్యాల సత్యనారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తన స్వగృహంలో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో రాజంపేట జనసేన సీనియర్ నాయకుడు అతికారి క్రిష్ణ తనదైన శైలిలో అటు తిరుపతి ఎన్నికల పరిశీలకుడిగా ఆరణి శ్రీనివాసులు గెలుపుకోసం ఇటు రాజంపేట అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం గెలుపుకోసం ఎంతగానో కృషి చేశారని అందరికీ తెలిసిన విషయమే అన్నారు దురదృష్టవశాత్తు బాలసుబ్రహ్మణ్యం ఓడిపోవడం భాదాకరమని అన్నారు. ఎన్నికలతో పని లేకుండా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో వుంటూ వారికి అండగా నిలుస్తూ ఆపదలో వున్న నిరు పేదలకు నిస్సాహాయకులకు మానవత్వంతో సహం చేస్తూ నిత్యం ప్రజల్లో వుంటున్న అతికారి క్రిష్ణ కు కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని కార్యకర్తలకు అండగా నిలుస్తున్న ఆయన సేవలను గుర్తించి రాజకీయాల పట్ల ప్రజా సమస్యల పట్ల చురుగ్గా పనిచేసే క్రిష్ణ అన్న లాంటి వ్యక్తికి గౌరవ ప్రధమైన నామినేటెడ్ పోస్ట్ ఇచ్చి తన సేవలను కూటమి పార్టీలు వినియ్గోగించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత లేకపోవడం బాధాకరం.

## తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్ వైఖరితో పార్టీకి నష్టం. నియోజకవర్గంలో పరిస్థితులను అధిష్ఠానం చక్కదిద్దాలి. రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి ఆవేదన.



మదనపల్లె జులై 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : తెలుగుదేశం పార్టీ గెలుపు, బలోపేతం కోసం కష్టపడి పనిచేసే నిజమైన, కార్యకర్తలు నాయకులకు తగిన ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమని, ఇంచార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి వైఖరి తో తంబళ్లపల్లి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లితోందని తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మదనపల్లి పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గంలో అసలైన టిడిపి నాయకులు,కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా టి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా అధికారంలో ఉన్నప్పుడు తనతోపాటు,మరికొందరు సిన్సియర్ నాయకులపై ఆ పార్టీ నాయకులు అనేక తప్పుడు కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. అంగళ్లు కేసులో ఏ1,యువగళం పాదయాత్రలో బ్యానర్లు ఏర్పాటు చేసినందుకు తనపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అయినప్పటికీ వాటన్నింటికీ ఎదురొడ్డి నిలబడ్డామన్నారు. తాను 2006 నుండి పార్టీ కోసం వివిధ హెూదాల్లో పని చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.2019 నుండి 2024 వరకు చిన్నస్థాయి నాయకులు, కార్యకర్తలను వైకాపా నాయకులు తీవ్రంగా వేధించారన్నారు.2024 ఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజకవర్గానికి దాసిరిపల్లి జయచంద్ర రెడ్డిని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అభ్యర్థిగా ప్రకటించారన్నారు. పేరుకు ఎమ్మెల్యే అభ్యర్థి మాత్రమేనని ఏ మండలంలో ఏ నాయకుడు పార్టీ కోసం పనిచేశాడో తెలియని పరిస్థితిలో ఆయన ఉన్నారన్నారు.దీంతో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభంజనం సృష్టించిన వేళ తంబళ్లపల్లెలో పార్టీ ఓటమికి ఇంఛార్జి విధానాలేనని తేటతెల్లం చేశారు.దాసిరిపల్లె కోసం పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసినప్పటికీ,బూత్ ఏజెంట్లను నియమించు కోకపోవడం,పోల్ మేనేజ్ మెంటులో విఫలం కావడమే ఆయన ఓడిపోవడానికి ప్రధాన కారణాలని తెలిపారు. దాసరిపల్లి జయచంద్రా రెడ్డి పార్టీలో కొందరికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ చాలామందిని పక్కన పెట్టడం పార్టీ కేడర్ తీవ్ర నిరాశలో కూలి పోయిందన్నారు. గతంలో తంబళ్లపల్లి టిడిపిలో ఈ పరిస్థితులు లేవన్నారు. ఇంచార్జ్ ఏకపక్ష నిర్ణయాలు నచ్చకపోయినప్పటికీ,తనలాంటి కొంతమంది నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేశారని,అయినప్పటికీ పార్టీ గెలవకపోవడం దురదృష్టకరమన్నారు.తన సొంత గ్రామమైన గట్టు, నాయిని బావి ఉమ్మడి పంచాయతీలో ఇంచార్జ్ దృష్టిసారించనప్పటికీ టిడిపికి మెజార్టీ వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్, మంత్రి నారా లోకేష్ తంబళ్లపల్లి నియోజకవర్గంపై దృష్టి సారించి పరిస్థితులను చక్కదిద్దాలని,ఇంచార్జిని సత్వరమే మార్చాలని, పార్టీ కార్యకర్తలకు తాము ఉన్నామంటూ భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే నియోజక వర్గంలో పార్టీ పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సత్కారం



రాజంపేట.జూలై.4 (తరణం ప్రతినిధి) కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘ (కే.ఈ.డబ్ల్యూ.ఏ.) ఆత్మీయ సమావేశం బుధవారం సాయంత్రం మన్నూరులోని తోట కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల పదవీ విరమణ గావించిన విశ్రాంత ఉపాధ్యాయులు నీలి రామకృష్ణయ్య, అరవ ఉమామహేశ్వర్ లను సంఘ బాధ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు ఉద్యోగుల సంక్షేమ సంఘం (కే.ఈ.డబ్ల్యూ.ఏ.) జిల్లా అధ్యక్షులు పరశురాం, గౌరవ అధ్యక్షులు సంభావు వెంకటరమణ, నియోజకవర్గ అధ్యక్షులు కోనేశెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అల్లం అశోక్ కుమార్ సంఘ బాధ్యులు రామాంజనేయులు, సతీష్, అల్లం సుబ్రహ్మణ్యం, పసుపులేటి నరసింహులు, గంగనపల్లి వెంకటరమణ, పి.సి. నరసింహమూర్తి, నాయుడోరి శ్రీనివాసులు, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, ప్రమీల, శిరీష, గోవిందమ్మ, భారతి, మాధురి, సుగుణావతి, లక్కాకుల శ్రీనివాసులు, బొక్కు శ్రీనివాసులు, సురేంద్ర, అరవ మోహన్ రావు, ఈశ్వరయ్య, నీలి రవీంద్ర, భరత్, ఆలం చంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ కాపు ఉద్యోగుల సంక్షేమం కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నిర్వహించనున్న కాపు ఉద్యోగుల విస్తృతస్థాయి సమావేశాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విభాగాలలో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఐకమత్యంతో కదలిరావాలని వారు కోరారు.

05.07_Thur-Tharanam 1-8.qxd 7/4/2024 6:33 PM Page 3



# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకి ఘన నివాళులు

### ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డి

రాజంపేట. జూలై.4 (తరణం ప్రతినిధి) విప్లవ వీరుడు, అగ్గిపిడుగు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర నాథ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ వీరుడు, అగ్గిపిడుగు, స్వాతంత్ర సమరయోదుడు అల్లూరి సీతారామరాజు ఆనాడు ఆంగ్లెయులతో తుపాకులతో పోరాటం చేసి పోరాడి మన దేశానికి స్వాతంత్రం తీసుకుని రావడం జరిగిందన్నారు . మనం కూడా ఆయనని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పోలి మురళీ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సుబ్బరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భాస్కర్ రాజు, పెద్దకారంపల్లి ఎంపీటీసీ బాబు, పెద్దకారంపల్లి సర్పంచ్ సుబ్బరాజు, సుబ్బరాజు, మున్సిపల్ కౌన్సిలర్ లు నవీన్ శెట్టి, వద్దే రమణ, సుబ్బారామిరెడ్డి,పట్టణ కన్వీనర్ కృష్ణా రావు,బీసీ సంగం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ దండు గోపీ, జడ్పీటీసీ దాసరి పెంచలయ్య, చికెన్ శ్రీను, మదనగోపాలపురం ఎంపీటీసీ మధు, రెడ్డయ్య, మహిళా నాయకురాలు మిరియాల సురేఖ, సుజాత మరియు క్షత్రియ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# పిడియస్ యు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు

**-నెత్తురుమండే యువతకు ఆరాధ్యుడు అల్లూరి.**
**-పిడియస్ యు రాష్ట ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న.**



కడప, చిన్న చౌక్, జులై -04-(తరణం విలేఖరి)-దేశ స్వాతంత్రంకోసం బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి నిలిచిన గొప్పవ్యక్తి అల్లూరి సీతారామరాజు అని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న అన్నారు. గురువారం కడపనగరంలోని పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరాయి పాలననుండి విముక్తికోసం తన ప్రాణాలను ఫణంగాపెట్టి బ్రిటిష్ పాలకులతో పోరాడిన గొప్ప విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యకోసం కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఆయన ఢీకొన్నారన్నారు.అల్లూరి సంస్కృతం,విలువిద్య, గుర్రపుస్వారీలో మంచి ప్రావీణ్యం కలిగిన వీరుడని,అల్లూరి ఆశయస్ఫూర్తితో విద్యార్థులు, యువత సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలు, అక్రమాలపై పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు నగరనాయకులు మనోజ్, ముబారక్ భాష, సందీప్,చరణ్,ఆసిఫ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయాల సాధన కోసం అందరూ కలసి రావాలి.

### ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.



మదనపల్లి జులై 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :స్వామి వివేకానంద ఆశయాల సాధన కోసం అందరూ కలసి రావాలని ఏబీసీ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక సొసైటీ కాలనీ లో పార్క్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహనికి మదనపల్లి రచయిత ల సంఘం ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారి, లయన్స్ హాస్పిటల్ అంజి లతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ మహా మేధావి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. అయన అడుగు జాడల్లోనే భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానంద ఇచ్చిన సందేశాలకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉ ందన్నారు.కేవలం ముప్పై తొమ్మిది సంవత్సరాలు మాత్రమే జీవిచినప్పటికీ భారతదేశ ఖ్యాతిని,భారతీయ సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. భారతదేశం తో పాటు పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారని గుర్తు చేశారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడం కొరకు ఆకస్మిక తనిఖీలు.

### 5.4 లక్షల విలువైన కాల్షియం నైట్రేట్ ఎరువు అమ్మకపు నిలుపుదల ఆదేశాలు జారీ. పీలేరు సహాయ వ్యవ సాయ సంచాలకులు రమణ రావు.



మదనపల్లె జులై 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందించడం కొరకు గురువారం మదనపల్లి మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ తెలిపారు. పీలేరు సహాయ వ్యవసాయ సంచాలకులు రమణ రావు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు కొనసాగాయి. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే అందించాలని ఏవేని నకిలీలు అమ్ము తున్నట్లు విచారణలో తెలిసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎప్పటికప్పుడు వారి అమ్మకపు రిజిస్టర్లను అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. తనిఖీలలో భాగంగా 10 టన్నుల కాల్షియం నైట్రేట్ ఎరువు విలువ 5.4 లక్షలకు అమ్మకపు నిలుపుదల ఆదేశాలు జారీ చేశారు. అనధీకృత సంస్థల ఎరువులు, విత్తనాలు ఏవైనా అమ్మకానికి ఉంచినట్లయితే వెంటనే సంబంధిత స్టాకు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టబడుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మదనపల్లె మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచార ప్రయత్నం న్యాయం జరగక మనస్తాపంతో వాష్మాలు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన మహిళ

### బాధితురాలిని పరామర్శించిన సుగవాసి సుబ్రహ్మణ్యం



అన్నమయ్య జూలై 4( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలంలో ఓదివీడు గ్రామం దూళ్ళ హరిజనవాడలో అదే గ్రామానికి చెందిన పెద్ద రెడ్డప్ప అనే వ్యక్తి చేతిలో అత్యాచార ప్రయత్నానికి గురై పోలీస్ స్టేషన్కు వెళ్లినా న్యాయం జరగకపోవడంతో మనస్థాపానికి గురైన నాగరత్న అనే మహిళ బుధవారం వాస్మోల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.విషయం తెలుసుకున్న టిడిపి ఇన్చార్జి సుగవాసి బాల సుబ్రమణ్యం గురువారం బాధిత మహిళను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితురాలికి అన్ని విధాల న్యాయం జరిగేందుకు కృషి చేస్తామన్నారు. బాధితురాలు కథనం మేరకు వివరాలలోకి వెళితే ఓదివీడు గ్రామం దూల్ల హరిజనవాడకు చెందిన నాగరత్న మంగళవారం బాత్రూంలో స్నానం చేసేందుకు వెళ్లగా అది గమనించిన పెద్ద రెడ్డప్ప అనే వ్యక్తి ఆమెపై అత్యాచార ప్రయత్నానికి పాల్పడడంతో ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో అతను అక్కడి నుండి వెళ్లిపోయాడు. వెంటనే ఆమె తన భర్తతో కలిసి వీరబల్లి పోలీసులకు జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై పలు రకాలుగా విచారించడంతోపాటు నిన్ను ఎక్కడెక్కడ పట్టుకున్నాడు ఏం చేసినాడని అవమానీయంగా అడగడంతో మనస్థాపానికి గురైన నాగరత్న వాస్మాల్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది.వెంటనే కుటుంబ సభ్యులు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారు.

# నీటి ట్యాంకులను పరిశీలించిన అధికారులు

**-ప్రతి రెండు,నాలుగవ శుక్రవారంనీటి ట్యాంకులు శుభ్రంచేయాలి.**
**- పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.**
**- వంట సామాగ్రి నిలువ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలి**
**- డయేరియా సూచనలు తెలిస్తే వైద్య సిబ్బందిని సంప్రదించాలి.**
**- విద్యార్థులకు డయేరియా పై అవగాహన కల్పించాలి.**



ఒంటిమిట్ట జూలై 4 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలలను ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు జి వెంకటసుబ్బయ్య, డి ప్రభాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మమ్మ, నాగలక్ష్మి, గంగరాజు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఉ న్నతాధికారుల ఆదేశాల మేరకు వారు ప్రతి పాఠశాలలో సందర్శించి నీటి ట్యాంకులను పరిశీలించారు. ప్రతి రెండవ మరియు నాలుగవ శుక్రవారం లో నీటి ట్యాంకులను పరిశుభ్రంగా చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంట ఏజెన్సీ వారు వంటలను చేయనప్పుడు శుభ్రతను పాటించాలన్నారు. నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. కలుషితమైన నీరు విద్యార్థులకు అందకుండా ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతము వాతావరణ పరిస్థితులు మారుతున్న కారణంగా డయేరియా వ్యాపించే ప్రభావం ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు డయేరియా పై అవగాహన కల్పించాలన్నారు.ఏ విద్యార్థులోనైనా డయేరియా లక్షణాలు ఉన్న యడల వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని, వారితోపాటు మండల విద్యాశాఖ సిబ్బందికి కూడా సమాజాన్ని తెలియజేయాలని అన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా అభివృద్ధి లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయులు పైనే ఉందని తెలిపారు.

# బోధనా సామర్థ్యాన్ని పెంచడానికి టీచ్ టూల్

### స్టేట్ టీచ్ టూల్ అబ్జర్వర్ సాయిరాం



రాజంపేట. జూలై. 4(తరణం ప్రతినిధి) ఉపాధ్యాయుల్లో బోధన సామర్థ్యాన్ని పెంచడానికి టీచ్ టూల్ నిర్వహిస్తున్నట్లు స్టేట్ టీచ్ టూల్ అబ్జర్వర్ సాయిరాం అన్నారు. గురువారం రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె ఎస్.జె యస్ యం జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం డివిజన్ నుంచి ఎంపిక చేసిన 90 మంది ఉపాధ్యాయులకు నిర్వహించారు.గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమంను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టు కునే విధంగా విద్యాబోధన సాగించడానికి అవసరమైన మెలకువలను నేర్పించనున్నట్లు తెలిపారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు కేటాయిస్తున్న సమ యంలో ప్రతి నిమిషం విద్యార్థుల విద్యాభి వృద్ధికి విని యోగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సాల్ట్ ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టులో భాగంగా టీచ్ టూల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోర్స్ ఇన్చార్జి చక్రధర్, కోర్స్ డైరెక్టర్ భారతి ,అర్పిలు శివరాం ప్రసాద్, రాజేష్,కృష్ణ, అశోక్ కుమార్ తదితర ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

05.07_Thur-Tharanam 1-8.qxd 7/4/2024 6:33 PM Page 4



# నీట్ పరీక్ష పేపర్ లీకేజీలో భాగమైన ఎన్టిఏ ఏజెన్సీని రద్దు చేయాలి.

## ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన శాంతియుత బంద్ ను అడ్డుకున్న పోలీసులు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల డిమాండ్.





మదనపల్లి జులై 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఐక్య విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మదనపల్లిలో బందును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీలో భాగమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని అలాగే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నీటి పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలని ఐక్య విద్యార్థి సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు స్థానిక మదనపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందుకు సహకరించా యిన్నారు. నీట్ పరీక్ష లికేజ్ కి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకొని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు న్యాయం చేయాలనికోరారు. నీట్ పరీక్ష వల్ల నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, నీట్ పరీక్ష విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి అర్హతలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో నీటి పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఐక్య విద్యార్థి సంఘాలు బందును 8 డిమాండ్లతో నిర్వహించారు. ఇందులో ఎన్ టి ఏ వ్యవస్థను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలలని, పీహెచ్డీ అడ్మిషన్లు కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు. ముంబై ఐఐటి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలను యూనివర్సిటీలో ప్రజాస్వామ్యాన్ని అణిచివేత చర్యలు ఆపాలని,దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ఆపాలన్నారు. పై డిమాండ్లతో శాంతియుత బందును నిర్వహిస్తున్న సందర్భంగా మదనపల్లి పోలీసు వ్యవస్థ విద్యార్థి సంఘ నేతలను అడ్డు కోవడం చాలా బాధా కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా కోశాధికారి వినయ్, మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కమలాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విష్ణు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతాంజలి కళాశాలలో వంగవీటి మోహన్ రంగ జయంతి

**సంబావు వెంకటరమణ**





రాజంపేట.జూలై.4 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణం లోని గీతాంజలి జూనియర్ కళాశాల లో గురువారం జలిజసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంబావు వెంకట రమణ ఆద్వర్యంలో కీ.శే శ్రీ వంగవీటి మోహనరంగా 77 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమావేసి ఘననివాళులు అర్పించిన నాయకులు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తరతరాలు మారిపోతుండొచ్చు,ఈ కలియుగాంతం వరకు,ఆరిపోని ఉజ్వల జ్యోతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి, మొక్కవోని ధీరుడు మహాయోధుడు, కష్టం అంటే నేను ఉన్నా అంటూ లక్షలమందికి అండగా నిలబడిన స్వర్గీయ కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా 77 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పంచడం సంతోషంగా ఉందని తరలిపారు.ఈ కార్యక్రమంలో నీలి ఈశ్వరయ్య ( బలిజ సేన అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి) లక్ష్మీనారాయణ, (లాయర్) కృష్ణ కుమార్ (లాయర్) చంద్రమౌళి, కత్తి సుబ్బరాయుడు, సుదర్శన్ థియేటర్ అదృష్ట, నీలి రవీంద్ర బాబు,అబ్బి గారి గోపాల్, సుబ్బ నరసయ్య, ప్రభాకర్ నాయుడు, చల్ల సుధాకర్ , సంబావు వినయ్ కుమార్ లతోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిస్వార్ధ సేవలకు ప్రతిరూపం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ.

## నిరాధరణ కు గురైన పిల్లల కళ్ళలో ఆనందాన్ని చూడటమే ఆనందన్ ద్వేయం. కల్మషం ఎరుగని చిన్నారుల నడుమ ఘణంగా వ్యవస్థాపకులు ఆనందన్ జన్మదిన వేడుకలు.







మదనపల్లి జులై 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నిస్వార్ధ సేవలకు ప్రతిరూపంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ తమ సేవలను అందిస్తూ ప్రజల ఆధరాభిమానాలను చురగొంటోంది. సమాజం లో తల్లి తండ్రులు లేక నిరాధరణ కు గురైన పిల్లల కళ్ళలో ఆనందాన్ని చూడటమే ద్వేయం గా వారి ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేయాలనే ఆశయం తో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ను స్థాపించిన వ్యవస్థాపకులు ఆనందన్. గురువారం స్థానిక దేవత నగర్ నందు గల ముత్తు ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు కల్మషం ఎరుగని చిన్నారులు, ఉపాధ్యా యులు, దాతలు, అభిమానులు నడుమ ఘణంగా వ్యవస్థాపకులు ఆనందన్ జన్మదిన వేడుకలు నిర్వహించడం తో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ కు ఎలాంటి సొంత భవనం లేకున్నా, నిధుల కొరత వెంటాడుతున్న దాతలు సహకారం తో నిర్విఘ్నంగా సంస్థ సేవలను ముందుకు తీసుకు వెళ్తున్నారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పిల్లలు సుమారు 80 మంది చిన్నారుల కు అశ్రయం కల్పిస్తూ ఉచితంగా చదువు నేర్పుతున్నారు. అలాగే వారికి ఆరోగ్యం విషయం తో పాటు ధ్యానం, యోగ, క్రీడలు, అట పాటలు, ఏకగ్రత, స్వయం ఉపాధి మార్గాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నేర్పిస్తున్నారు. తల్లితండ్రి మురియు ఇద్దరు లేని అనాదలను చేరదీసి వారికి ఆశ్రయం ఇవ్వడమే కాకుండా విద్యాబుద్ధులు నేర్పుతు ప్రయోజకులను చేయడమే లక్ష్యంగా ఏర్పాటైన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వారి పాలిట అనంద నిలయంగా మారి తల్లి తండ్రులు లేని లోటును మరిపిస్తున్నారు ఆశ్రమ నిర్వహకులు మరియు వ్యవస్థాపక అధ్యక్షులు ఆనందన్. ఇప్పటికి అద్దె భవనంలోనే సంస్థ సేవలు కొనసాగు తున్నాయి. ముత్తు స్కూల్ పిల్లలంతా సోదర బాదంతో పెద్ద కుటుంబంలా కొనసాగుతూ నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువు కొంటున్నారు. వీరికి నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తను ఫలితాలను రాబడు తున్నారు. మరో వైపు చిన్న పిల్లలకు ఆశ్రమంలోనె ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వారా తరగతులు బోధిస్తున్నారు. సంస్థ ను ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు ఎలాంటి నమస్య రాకుండా అందరి సహాయ సహకారాలతో మరింత ముందుకు తీసుకెళ్ళడానికి నిస్వార్ధంగా మరింత మందికి సేవలను అందించడానికి దాతలు, ప్రముఖులు, ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని ఆనందన్ కోరుతున్నారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలను పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిదులు, ప్రభుత్వ అధికారులు సందర్శించి అశ్రమ నిర్వహణపై అభినందనలు, ప్రశంసలు గుప్పిస్తున్నారు. అలాగే విద్యారులకు అనారోగ్య సమస్యలు రాకుండా ప్రముఖ వైద్యులుచే పిల్లలకు తరచు వైద్య సేవలు అందించడం జరుగుతోంది. అలాగే విద్యార్థులకు కరాటే, డాన్స్, శిక్షణ తో పాటు కుట్లు, అల్లికలు, క్యాండిల్స్, అగర్బత్తీలు తయారీ వంటి నేర్పిస్తున్నారు. పిల్లలను అన్ని విదాల ముందుకు తీసుకెళ్ళడం కోసం సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తు వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం జరుగు రోందన్నారు. ప్రభుత్వం తమ సేవలను గుర్తుంచి నిదులు మంజూరు చేస్తే మరిన్ని బాధ్యతలతో సేవలందిస్తామని పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమం లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు, జనరల్ సెక్రెటరీ కవితా రాణి, ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ కృష్ణ చరణ్, దాతలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, విద్యార్టులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**కలెక్టర్ ఆనంద్**



నెల్లూరు, జులై 4(తరణం బ్యూరో )స్వాతంత్రోద్యమం లో అశువులు బాసిన అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం గురువారం కలెక్టరేట్ లో నిర్వహించారు. కలెక్టరేట్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుని జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సేథు మాధవన్ , కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇంచార్జి డి ఆర్ ఓ పద్మావతి, రెవిన్యూ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడికష్టపడి చదవండి విజయం మీదే.

## విద్యను ప్రోత్సహించడం అభినందనీయం. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి.





కమలాపురం జూలై 4(తరణం విలేఖరి) ప్రతి విద్యార్థి ఇష్టపడికష్టపడి చదివితే విజయం మీదేనని ఎమ్మెల్యే పు త్తా కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుత్తా మారుతి మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తండ్రి పుత్తా ఎల్లారెడ్డి పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డిల చేతుల మీదగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు, ఇందులో 5.500 రూపాయలు 5000. రూపాయలు4.500 రూపాయలు విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి కష్టపడి చదివితే విజయం మీదే అవుతుందని ప్రతి విద్యార్థి పోటీ తత్వంతో చదవాలన్నారు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా చదివి అర్థం చేసుకోవాలని ఒకవేళ అర్థం కాకపోతే తరగతి గదిలోనే మరోసారి చెప్పాలని ఉపాధ్యాయులు అడగవచ్చు అన్నారు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు విద్యార్థినీ విద్యార్థులు చిన్న వయసు నుంచి చదువును అభ్యసించాలని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మరింత ప్రోత్సాహంగా వారి చదువుకు అండగా నిలిచి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు ప్రధానం చేయడం అభినందనీయమన్నారు, వీరి లాగానే ప్రతి ఒక్కరూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలని అన్నారు, ఉన్నత చదువులు చదివి మంచి కొలువులు పొంది పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకొని రావాలన్నారు నేటి బాలలే రేపటి పౌరులు అన్న నినాదం అందరికి తెలిసిందేనని విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ నేర్చుకోవాలని ఉపాధ్యాయులను గౌరవించాలని ఆయన తెలిపారు విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకొని మీరు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలన్నారు, ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉచితంగా లభిస్తాయని పాఠ్యపుస్తకాలు నోటుబుక్స్ బ్యాగులు షూస్ యూనిఫామ్ అన్ని ఉచితంగానే అందజేస్తున్నారని విద్యార్థులంతా వాటిని వినియోగించుకోవాలన్నారు.తల్లిదండ్రులు కష్టపడి కూలి పని చేసుకుంటూ మిమ్ములను చదివిస్తున్నారని వారి కష్టానికి పెద్ద ఫలితం మీరు బాగా చదివినప్పుడే దొరుకుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వన్ బేబీ పదనో ఉపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు టిడిపి నాయకులు రాఘవరెడ్డి ఓబులంపల్లి రవీంద్రారెడ్డి భూమి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఈశ్వర్ రెడ్డి రెడ్డయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి కలిగిన ఎరువులు మాత్రమే అమ్మండి..



## విత్తనాల,ఏరువులు, పురుగుమందుల దుకాణాలు తనిఖీ

కమలాపురం, జూలై 4(తరణం విలేఖరి) బుధవారంకడప ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ రెడ్డి కమలాపురం మండలంలోని ఎరువులు విత్తనాలు పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగినది . కమలాపురం మండలం లోని విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల దుకాణదారులు రైతులకు నాణ్యమైన మరియు అనుమతి గల విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులను మాత్రమే అమ్మాలని సురేష్ రెడ్డి తెలియచేసారు. మండలంలోని ప్రతి దుకాణదారుడు నిబంధనలకు లోబడే ఎరువులు విత్తనాలు,పురుగుమందుల,అమ్మకాలను జరపాలని సూచించారు, ఎం.ఆర్.పి ధరలకు లోబడే అమ్మకాలు జరపాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకొంటామని తెలియచేసారు. అలాగే స్టాక్ రిజిస్టర్లు మరియు ధరల పట్టిని పరిశీలించారు.రైతులు కూడా కొన్న ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందులకు తప్పనిసరిగా రసీదులు పొందాలని కోరారు, అనుమతి ఉన్న దుకాణదారుల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలనీ రైతులకు సూచించారు. పలు రికార్డులను పరిశీలించి డీలర్స్ కు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమలాపురం మండల వ్యవసాయ అధికారి ఏం.సరస్వతి, మండలంలోని డీలర్స్ పాల్గొనడం జరిగినది.

# పదవులు శాశ్వతం కాదు...ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి:

### కడం ఎంపీపీ ముగింపు లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్( కదం )జులై 4(తరణంబ్యూరో ప్రజా ప్రతినిధులు లకు పదవులు శాశ్వతం కాదనినిత్యం ప్రజల మధ్య ఉంటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారంసాయంత్రం కడెం మండల ప్రజా పరిషత్ ప్రజా ప్రతినిధుల ముగింపు సమావేశంలో పాల్గొన్నారు మండలంలోని ఎస్ కె పంక్షన్ హాలులో ఎంపీపీ అలెగ్జాండర్ , జడ్పీటీసీ, శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్, ఎంపీటీసీల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మంచి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రజలకు పార్టీలకు అతీతంగా సేవలందించాలన్నారు. గ్రామాల పట్టణాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. ప్రజా క్షేత్రంలో ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ వారు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల బాధలను తీర్చిన నాయకులకు ప్రజల అండ దండాలు ఎల్లప్పుడూ వెనంటి ఉంటాయాని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ, కో–ఆప్షన్, ఎంపీటీసీలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మన్యం వీరుడికి ఘన నివాళి..

### చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జూలై 04 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం భారత స్వాతంత్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీ చౌరస్తాలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ సందర్భగా వారు మాట్లాడుతు..గిరిజన, బడుగు బలహీన వర్గాలను స్వాతంత్ర సమరంలో భాగస్వామ్యం చేసిన మహోన్నత నాయకుడు సీతారామరాజు అని ఆయన కొనియాడారు. ఆయన స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నవనీత జగదీష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల కూల్చివేస్తున్న. .జిహెచ్ఎంసి అధికారులు

శేరిలింగంపల్లి, జూలై 04 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, అయ్యప్ప సొసైటీలో సాగుతున్న వందలాది అక్రమ నిర్మాణాలపై తూతూమంత్రవు కూల్చివేతలతో ముందుకు సాగుతోంది..అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమాలపై చర్యలకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో సిబ్బంది కూల్చివేతలు చేపట్టడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది హైదరాబాద్ నగరానికి గుండెకాయలాంటి హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఎటువంటిఅనుమతులు లేకుండా పేకమేడల్లాంటి నిర్మాణాలతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న విషయమై తరణం పత్రిక కథనాలు ఎన్నో సార్లు ప్రచురిస్తే నేటికీ ఉన్నతాధికారు లు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలకు ఆదేశించడంతో ఇంతకాలంమౌనమునులుగా వ్యవహరించిన అవినీతి అధికారులు సైతం స్పందించాల్సి వచ్చింది. దీంతో అధికారులు కదిలొచ్చారు. తూతూమంత్రపు కూల్చివేతలుశేరిలింగంపల్లి జోనల్ వరిధిలోని చందానగర్ –21 సర్కిల్ ఏసీపీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కూల్చివేతలను చేపట్టగా, అవినీతి అధికారులు ప్రజల సమక్షంలోనే పేవర్లలో రావడం సాధారణమని, ఒకటి రెండు కూల్చితే, మాకు ముట్టాల్సినవి ముడతా యంటూ నర్మగర్భంగా పేర్కొనడం గమనార్హం. దీంతోఅక్రమ నిర్మాణాలపై టాస్క్ ఫోర్స్ బృందాలు చర్యలకు దిగితే తప్ప, అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడదన్న అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది.జోనల్ కమిషనర్ ఆదేశాలు భేఖాతర్ అక్రమ నిర్మాణాలపై స్పందించిన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలనిఆదేశాలిచ్చినట్లుతెలుస్తుండగాకాసుల కక్కుర్తితో అక్రమనిర్మాణదారులతో కుమ్మక్కై అవినీతి అధికారులు జడ్సీ ఆదేశాలను సైతం భేఖాతర్ చేసినట్లు కనిపిస్తోంది. కేవలం మొక్కుబడిగా కూల్చివేతలు చేపట్టడంతో పాటు, ఆయా బిల్డింగ్ లకు కేవలం రంధ్రాలు వేసి, వదిలేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అవినీతిఅధికారులపై విచారణ జరపడంతో పాటు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మరి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.




# స్వర్గీయ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఘన నివాళి



ఖానాపూర్ జులై 4(తరణం బ్యూరో )స్వర్గీయ మాజీ ఎంపీ బిజెపి జాతీయ నాయకులు రమేష్ రాథోడ్ ఆశయాలను నెరవేరుస్తాం అని బిజెపి నాయకులు అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జగన్నాథ్ చౌక్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ రమేష్ రాథోడ్ నివాళులు అర్పించి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి మహోన్నత మైన నాయకున్ని కొల్పయమని ఆవేదన చెందారు కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు నాయినిసంతోష్ ఆకుల శ్రీనివాస్ అంకం మహేందర్ దాదే మల్లయ్య తోట సత్యం బెజ్జరపు రాజేశ్వర్ యం, సురేష్ రవి శేకర్ ఖానాపూర్ పట్టణ మండల ప్రజలు బిజెపి కార్యకర్తలు స్కూల్ విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు

# యువతిపై అత్యాచారం కేసులో పోలీసుల దర్యాప్తు



శేరిలింగంపల్లి, జూలై 04 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ లో ఓ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేస్తున్న యువతిపై అందులోనే పని చేసే సంగారెడ్డి, జనార్దన్ రెడ్డి అత్యాచారం చేసిన విషయం తెలిసిందే. కాగా వెంచర్ చూపిస్తామని చెప్పి ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారని, కూల్ డ్రింక్ లో మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు మియాపూర్ సీఐ ప్రసాద్ తెలిపారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు మియాపూర్ పోలీసులు తెలియజేసారు.

# నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి

### ..జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి





పఠాన్ చేరు, జూలై 04 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో రహదారులని శుభ్రం చేయడం ద్వారా పోగయ్యే చెత్తతో పాటు కాలనీలలో పేరుకుపోయే నిర్మాణ వ్యర్థాలను గుత్తేదారు ఎప్పటికప్పుడు తొలగించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశించారు. సంబంధిత అధికారులు వీటిపై పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పఠాన్ చేరు ఆర్.సి.పూర్ సర్కిల్లో జెడ్ సి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో రహదారులు డ్రైనేజ్ మార్కెట్ డ్రైన్ లు స్మశాన వాటిక రైతుబజార్, మ్యాక్స్ సొసైటి ఇతర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్ సి మాట్లాడుతూ..అధికారులు క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణతో పనిచేసే రహదారులను శుభ్రం చేసెలా పరిశుభ్రత నెలకొనేలా చూడాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ముంపు సమస్యలు లేకుండా నాళాలు డ్రయిన్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. చెరువులు కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసి సురేష్ ఇతర విభాగం అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంత భద్రతల పరిరక్షణలో ఏకాగ్రతగా పని చేయాలిఎస్పీ

### డా" జానకి షర్మిల



నిర్మల్ జూన్ 4(తరణం బ్యూరో )శాంతిభద్రత ల పరి రక్షణలో అప్రమత్తంగా పనిచేయాలని నిర్మల్ జిల్లా ఎస్పీ అన్నారు భైంసా సబ్ డివిజన్ కి ఎ.ఎస్.పి గా నూతనంగా నియమితులైన అవినాష్ కుమార్ మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల కలిశారు ఈ సందర్భంగా భైంసా సమస్యలపై చర్చించారు అవినాష్ కుమార్ బీహార్ రాష్ట్రానికి చెందినవాడని ఐఐటీ రూర్కీ లో ఇంజనీరింగ్ పూర్తిచేసారు. 2021 లో సివిల్స్ లో ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. ట్రైనింగ్ పూర్తీ చేసుకుని గ్రేహౌండ్ లో దళ కమాండర్ గా విదులు నిర్వర్తించి భైంసా ఎ.ఎస్.పి గా నియమితులైనారని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు భైంసా శాంతి పద్ధతుల పట్ల అప్రమత్తంగా వ్యవహారించాలని సూచించారు

# గ్రేటర్ హైదరాబాద్ లో కమిషనర్ ఆమ్రపాలి ఆకస్మిక తనిఖీలు,



శేరిలింగంపల్లి, జూలై 04 (తరణం ప్రతినిధి):జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి నగరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నారాయణగూడలో శానిటేషన్ పనులపై ఆరా తీశారు. మార్కెట్ కాంప్లెక్స్ లో గదుల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని జెడ్ సి ని ఆదేశించారు. శంకర్ మట్ వద్ద రాంకీ ఆర్ ఎఫ్ సి వెహికిల్ డ్రైవర్ లతో ఆమె మాట్లాడారు. చెత్త తరలింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరో స్కూల్ విద్యార్థినికి పరిశుభ్రతపై కమిషనర్ అవగాహన కల్పించారు. కమిషనర్ వెంట శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవి కిరణ్, తదితరులు ఉన్నారు.

05.07_Thur-Tharanam 1-8.qxd 7/4/2024 6:33 PM Page 6



# వివేకానందని 122వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన..కసిరెడ్డి భాస్కరరెడ్డి



శేరిలింగంపల్లి, జూలై 04 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివేకానందుడి బోధనలను అనుసరించి, దేశంపట్ల ప్రేమను పెంచుకోవాలని బిజెపి నేత, గౌతమీనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. వివేకానందుడి 122 వ వర్ధంతి సందర్భంగా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించిన సందర్భంగా ఆయన మాటాడుతూ..వివేకానంద ఆశయాలకు అనుగుణంగా యువత సిద్ధం కావాలని, మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన దేశ యువత ప్రపంచంతో పోటీపడుతున్నారని మన ఆర్థిక వ్యవస్థకు భవిష్యత్తు ఆశాకిరణాలని కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నూనె సురేందర్, ప్రధాన కార్యదర్శి బాదం సాయిబాబు, అశోక్ కుమార్, రామస్వామి, నర్సింహ, భవానీ, స్వాతి, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

## తహసిల్దార్ కు మహిళా మోర్చా తరపున వినతి పత్రం అందించిన..బిజెపి ఇంచార్జీ రవికుమార్ యాదవ్





శేరిలింగంపల్లి, జూలై 04 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళలకు మాయమాటలు చెప్పి మహిళల ఓట్ల ద్వారా గద్దెనెక్కిన ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మహిళా మోర్చా నాయకురాలు వరలక్ష్మి, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, స్రవంతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఇచ్చిన హామీలు ఇచ్చి సరిగ్గా ఎనిమిది నెలలు పూర్తవుతుంది కానీ ఇప్పటివరకు హామీలు అమలు చేయడం లేదని శేరిలింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎమ్మార్వో వెంకారెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి వారి యొక్క మేనిఫెస్టోలో ఎన్నో అమలు కాని హామీలను ప్రకటించి గద్దెనికి కాలయాపన చేస్తున్నారని, పార్టీ ఫిరాయింపుల పై ఉన్న శ్రద్ధ పాలనపై లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఇస్తానన్న మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు నవవధువు కు ఇస్తానన్న తులం బంగారం, 18 సంవత్సరాలు నిండి కాలేజీ కి వెళ్ళే ప్రతి ఆడపిల్లకు ఇస్తానన్న స్కూటీలు, విద్యార్థులకు ఐదు లక్షల విద్యార్థి హామి కార్డులు, మహిళలకు 4000 వేల పెన్షన్ బకాయిలతో సహా చెల్లిస్తామన్న హామీలు ఏమైనాయి, వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ తరపున స్థానిక ఎమ్మార్వో కి విన్నవిస్తూ ఇలా అమలు కాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా మా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ యాదవ్, హనుమంతు నాయక్, రాజు శెట్టి, ఆంజనేయులు సాగర్, తిరుపతి, రమేష్, కవితా బాయ్, మౌనిక, హేమ, రాణి, సీమ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కి ఘన సన్మానం

## మాజీ మార్కెట్ చెర్మన్ కల్వకుంట్ల నారాయణ



ఆదిలాబాద్ జులై 4(తరణం బ్యూరో ) మరి అదిలాబాద్ జిల్లా నాయకులు మాజీ మంత్రి జోగురామన్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ తదితరులు గురువారం ఘనంగా సన్మానించారు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రామన్న పుట్టినరోజు జిల్లా ప్రజలు నాయకులు ఘనంగా నిర్వహించారు ఖానాపూర్ తిమ్మాపూర్ విడిసి అధ్యక్షులు బీసీ రాజన్న పలువురు మున్నూరు కాపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినశేరిలింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..

## రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, జూలై 04 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి, ఎల్లమ్మబండ లో నూతనంగా విగ్ర ఆవిష్కరణ చేసిన మరొక ఉద్యమ నేత, రాజకీయ దురంధరుడు వంగవీటి మోహనరంగా ల జయంతి సందర్భంగా గురువారం వారి విగ్రహాలకు పూలమాలవేసి అర్పించి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ..భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహా జ్వలశక్తి, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయం, అగ్గిపిడుగు, మాన్యం విప్లవ వీరుడు, తెలుగు జాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వీర కిశోరం మన అల్లూరి బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీరుడు, యోధుడు అని కొనియాడిన రవికుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు అల్లూరి రామరాజు, మణి భూషణ్ భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ నరేష్, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, నవీన్ గౌడ్, కమలాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, వీరాచారి, శేషయ్య అరుణ్ కుమార్, గోపాల్ రావు, సునీల్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణంరాజు, సీతారామరాజు, బాలు యాదవ్, స్రవంతి, లలిత రెడ్డి, సైదమ్మ, మమత, జయశ్రీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు షీ టీం రక్షణగా ఉంటుంది డ్యాంగపూర్ ప్రాంగణంలో అవగాహన






నిర్మల్ జులై 4(తరణం బ్యూరో ) అన్ని వేళల్లో మహిళలకు రక్షణగా షీ టీం వ్యవహరిస్తుందని నిర్మల్ జిల్లా దేంగాపూర్ మహిళా ప్రాంగణంలో గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో షీ టీం పోలీసులు వివరించారు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశానుసారం మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఈ సందర్భంగా అప్పల విషయాలు మాట్లాడుతూ సైబర్ నేలల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్ మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తుల గ్రూపుల నుండి వచ్చిన మెసేజ్లను అనుకరించరాదన్నారు అలాగే వచ్చిన లింకులను ప్రెస్ చేయవద్దని అనుమానం వచ్చినట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలని మహిళా పోలీసులు అన్నారు డయల్ 100 తోపాటు టి సేఫ్ ఆప్ ను వినియోగించుకోవాలని కోరారు ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా పోలీసులకు తెలియపరచాలని ఎవరిని గుడ్డిగా నమ్మకుండా తమ వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వరాదని హెచ్చరించారు ఇలాంటి సమస్యలున్న 87126 59550 ఫోన్ చేసి టీ షీం పోలీస్ స్టేషన్లను సంప్రదించి మహిళలు ప్రమాద బారి నుండి తప్పిచ్చు కోవాలని కోరారు అవగాహన కార్యక్రమం లో వందలాదిమంది మహిళలుఅంగన్వాడి ఆశ తదితరూలతో పాటు షీ టీం బృందం పోలీసులు పాల్గొన్నారు

# మైనర్ ర్యాష్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పట్టుపడితే చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల











నిర్మల్ జులై 4(తరణం బ్యూరో ) మైనర్ బాలబాలికలు డ్రైవింగ్ చేసిన రేష్ డ్రైవింగ్ చేసిన పట్టుపడితే చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు పేరెంట్స్ ద్విచక్ర ఇతర వాహనాలు మైనర్లకు ఇవ్వరాదని హెచ్చరించారుఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఎస్పి జానకి షర్మిల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని అన్నారు. అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఇన్సూరెన్స్ లేని వాహనాల వాళ్ళ జరిగే ప్రమాదాలలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి ఎటువంటి ఆర్థిక సహాయం అందదు. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన జిల్లా పోలీసులు ఎస్పి గారి ఆదేశాలతో ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 49 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు కాగా 7169 ర్యాష్/స్పీడ్ డ్రైవింగ్ కేసులు, 2385 డ్రంకెన్ డ్రైవ్ కేసులు, 456 ర్యాంగ్ సైడ్ డ్రైవింగ్, 490 నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసులు,2164 ట్రిబుల్ రైడింగ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు.గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్చుచేసి అధిక శబ్దం వచ్చే వాటిని అమర్చుతూ..పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ తో అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని, ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు ఎస్పీ ఆదేశాను సారంగా తీసుకుంటామని అన్నారు. ముందుగా సంబంధిత వాహనానికి ఉన్న మోడిఫైడ్ సైలెన్సర్లు తొలగించి, జరిమానా వేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలగించిన సైలెన్సర్ల స్థానంలో ఆ సంస్థ ఇచ్చిన పొగగొట్టాలని అమర్చాలని సూచిస్తున్నామని పెర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి తరచూ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ అధికారులు అందరు అవగాహన కల్పించుకొని ప్రజలకు వివరించాలన్నారు జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ లోని సి ఐ,ఎస్ఐలకు ప్రజలు సహకరించాలని ఎస్పీ డా "జానకి షర్మిల కో తెలిపారు.

05.07_Thur-Tharanam 1-8.qxd 7/4/2024 6:33 PM Page 7



# ఏపీ ఎస్. పి.డి.సి. ఎల్ కాంజుమర్ యాప్ ద్వారా బిల్లు లు చెల్లించండి..



నెల్లూరు జూలై 4(తరణం బ్యూరో )ఆర్.బి.ఐ మార్గదర్శకాలను అనుసరించి ఇక మీదట విద్యుత్ చార్జీల బిల్లులను ఫోన్ పే, గూగుల్ పే,పేటిఎం మరియు ఇతర యుపిఐ యాప్ ల్లో చెల్లించరాదని విద్యుత్ శాఖ ఏఈ మల్లికార్జున్ తెలిపారు. గూడూరులో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లులను ఏపి ఎస్.పి.డి.సి.ఎల్ కంజుమర్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని దాని ద్వారా చెల్లించుకోవాలన్నారు. అలాగే డిస్కం వెబ్ సైట్ నుండి కూడా బిల్లులు చెల్లించవచ్చని ఎఈ మల్లికార్జున్ వివరించారు.

# మినుము పంటను పచ్చ దోమ, తెల్ల దోమ నుంచి రక్షించుకోండి.



కమలాపురం, జూలై 4(తరణం విలేఖరి) మినుము పంటను తెల్ల దోమ, పచ్చ దోమ రబ్బర్ పురుగుల నుంచి రక్షించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి అన్నారు. గురువారంకమలాపురం మండలంలోని టి. చదిపిరాళ్ళ గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి.నరసింహ రెడ్డి మినుము పంట పొలాలను సందర్శించారు. మినుము పంటలో రబ్బరు పురుగు మరియు తెల్ల దోమ ,పచ్చ దోమ పురుగులు నష్టం కలుగ చేస్తున్నాయని తెలియచేశారు.మినుము పంట10-15 రోజుల వయసులో క్లోరోపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్లు లేదా అసిఫెట్ 1.5 గ్రామ్ లేదా మోనోక్రోటోఫోస్ 1.6 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియచేశారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఏమమెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు మరియు 19:19:19 ఎరువును 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.తెల్లదోమ,పచ్చ దోమ నివారణకు గాను అసిటామిప్రిడ్ 0.3 గ్రాములు లేదా ఇమిడా క్లోప్రిడ్ 0.3 మిల్లీ లీటర్లు లీటర్ నీటి కలిపి పంట తడిచేలాగా పిచికారి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మమత,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - ఒంటిమిట్ట ఎంపీడీవో జిఎస్ రామచంద్ర



ఒంటిమిట్ట జూలై 4 తరణం విలేఖరి విద్యార్థులకు రుచికరమైన, శ్రేష్టమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఒంటిమిట్ట మండలం ఎంపీడీవో జి ఎస్ రామచంద్ర అన్నారు. ఆయన గురువారం ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపల్లిని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. . మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరియు స్వయంగా పరిశీలించారు. ఏజెన్సీ వారితో మాట్లాడి విద్యార్థులకు మంచి నాణ్యత తో కూడిన భోజనం వడ్డించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి పోయిన సంవత్సరం పదవ తరగతి లో వచ్చిన ఫలితాలు మాదిరే ఈ సంవత్సరం కూడా సెంట్ పెర్సెంట్ పాస్ అయ్యేలాగా విద్యార్థులకు విద్యాబోధన చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని అన్నారు. డయేరియా మరియు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు127 జయంతి

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చెప్పలి రాజారావు



కడప జూలై 4 (తరణం విలేకరి)కడప ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు గారి 127 వ జయంతిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం గురించి ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చెప్పలి రాజారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జూలై నాలుగో తారీఖున విశాఖపట్నంలో జన్మించిన బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగినది. బ్రిటీష్ అధికారులపై విప్లవానికి అల్లూరి సీతారామరాజు తెరదీశారు. బ్రిటిష్ అధికారులు తన ఉద్యమాన్ని నీరుగార్చి 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామ సమీపాన రాజుగారు స్వయంగా లొంగిపోవడం జరిగినది. అల్లూరి సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మ త్యాగం చేసిన 23 సంవత్సరాల కు ఆగస్టు 15 1947న భారత ప్రజలకు స్వాతంత్రము లభించినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నూర్జహాన్, ఇన్చార్జి ప్రిన్సిపల్ అబీబుల్లా, శివ హరి ప్రసాద్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్రమౌళి, అమీరుల్లా ఖాన్, యోగేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతము చేయడం జరిగినది.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

## పిడి ఎస్ యు,ఎస్ ఎఫ్ ఐ నాయుకులు



రాజంపేట.జూలై.4(తరణం ప్రతినిధి)నీట్ మరియు నెట్ పరీక్ష పేపర్ లీకేజీ ను నిరసిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల వేదికగా జూలై 4వ తేదీన దేశంలో విద్యాసంస్థలన్నీ ఎల్ కేజి టు పీజీ బందుకు పిలుపునివగా రాజంపేట పట్టణంలోని అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ అలానే ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో మూసి వేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడియస్ యూ) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సంఘాల ఆధ్వర్యంలో బంద్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యు,జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ దేశ గౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే ఎన్ టి ఏ ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్న ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ఎన్ టి ఏ ను పునరుద్ధరించవలసిన అవసరం ఉందని చెప్పారు. కానీ బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని గాని నీటి పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని గానీ ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యం అని వారు అన్నారు.ఈ సందర్భంగా నీట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ టి ఏ) రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలలు మూసివేత ఆపాలని వారు నినాదాలు ఇస్తూ డిమాండ్ చేశారు. జూలై 4వ తేదీ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు విద్యార్థి సంఘాలు నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. నీట్ పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ నియమ నిబంధనల ప్రకారం జూన్ నెల 14న విడుదల కావాల్సి ఉండగా పరీక్షల నిర్వహణలో లోపాలు బయటకు రాకుండా ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు జూన్ నెల 4వ తేదీన విడుదల చేయడం అనేక అనుమానాలకు దారితీస్తున్నాయని అన్నారు. పరీక్షలో కొంత మంది విద్యార్థులకు 718, 719, 720/720 మార్కులు ఎలా వచ్చాయని ఎన్ టి ఏ ఏజెన్సీని ప్రశ్నించారు. యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామని చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేస్తూ దాటివేసే ధోరణిలో ఉందన్నారు. అలాగే గ్రేస్ మార్కులు కలపాలని నీట్ యూజ్ నియమనిబంధనలలో లేకున్నా ఎలా కలిపారని ప్రశ్నించారు. విడుదలైన పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో వరుసగా ఉన్న విద్యార్థులకు ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తి చూపుతుందన్నదని తెలిపారు. పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం ఎన్డీఏ విచారణ చేపట్టకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీష్ లో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ యూజీ పరీక్షను స్థానిక బాషలలో కూడా నిర్వహించి దక్షణాది రాష్ట్రాల విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నీట్ యూజ్ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని, అక్రమాలపై వస్తున్న ఆరోపణలను పరిగణలోకి విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ పై దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా తక్షణమే స్పందించి నీట్ మీధ తమ వైఖరినీ స్పష్టం చేయాలన్నారు. ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించకుంటే ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యూ, ఎస్ఎఫ్ఐపట్టణ నాయకులు నాని, సుదర్శన్, యశ్వంత్, ప్రవీణ్, కుమార్, సాయి ఇమ్రాన్, చందు, ప్రసాద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగళ్లులో సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం.

## ముఖ్య అతిథిగా హాజరైన నోడల్ ఆఫీసర్ ఎం.ధనలక్ష్మి.




మదనపల్లె జూలై 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : నీతి ఆయోగ్ రూపొందించిన సంపూర్ణత అభియాన్ పథకానికి పైలట్ ప్రాజెక్ట్ కింద లక్కిరెడ్డిపల్లి, కోడూరు, కురబలకోట మండలాలు ఎంపికయ్యాయి. ఇందులో భాగంగా గురువారం కురబలకోట మండలం, అంగళ్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి హాజరు కాగా,టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి జనవరి 07,2023న ఈ కార్య క్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా సుపరిపాలనలో ప్రజల భాగ్యస్వామయం మరియు జీవన ప్రమాణాలు పెంపాదించడం లో వారికి అందుతున్న సేవలును మారుమూల గ్రామీణ ప్రాంతాల వారికి అందించాలన్నారు.ప్రభుత్వ అధికారులు బహు ప్రభుత్వ కార్యక్రమాలు ద్వారా ప్రజలలో భాగ్యస్వామ్యం మరియు చైతన్యాన్ని పెంపాదించాలన్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సమన్వయంతో జులై 1వ తేదీ నుండి సెప్టెంబర్ 30 తేది వరకు సంపూర్ణత అభియాస్ కార్యక్రమంలో 40 సూచికలు ఉండగా ఈ 3 మాసాలు 6 సూచీకలను ప్రచార ఉద్యమంగా చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా సంపూర్ణతను సాధించాలన్నారు.నిర్ణీత సమయంలో గర్భవతులు నిర్ధారణ నమోదు, గర్భవతులుకు పోషణ సరఫరా,30 సంవత్సరాలు పైబడిన వారికి అధికరక్తపోటు,మధుమేహం నిర్ధారణ పరీక్షలు, వ్యవసాయ భూమి నాణ్యత పరీక్ష మరియు స్వయం సహాయక సంఘాలును పునరుద్దిపించడం.అనంతరం పాఠశాల విద్యార్థులచే అంగళ్లు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,గ్రామపెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు వరి విత్తనాలు పంపిణీలో పాల్గొన్న బొడ్డేడ మురళి




(అనకాపల్లి.జూలై 04,తరణం ప్రతినిధి)అనకాపల్లి నియోజకవర్గం కూటమి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ,టిడిపి ఇంచార్జ్ పీలా గోవిందా సత్యనారాయణ ఆదేశాలతో అనకాపల్లి రైతులకు స్థానిక జీవీఎంసీ 80,81,వ వార్డు పరిధిలోని గవరపాలెం భీశెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో రైతులకు సబ్సిడీపై ఆర్ జి ఎల్ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది.జీవీఎంసీ 80,81వ వార్డు టిడిపి అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు మళ్ళ సురేంద్ర, టీడీపీ నేత బొడ్డేడ మురళి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,టీడీపీ ఇంచార్జి పీలా గోవింద ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతుల కోరుకున్న లాభసాటి విత్తనాలను అందించాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. బయట మార్కెట్లో 300 కేజీల బస్తా 1350 రూపాయలు ధర ఉండగా సబ్సిడీపై నెంబర్ వన్ క్వాలిటీతో 960 రూపాయలకే సబ్సిడీపై రైతులకు అందిస్తున్నామన్నారు.రైతులకు అందించే ప్రయోజనాల్లో ఎలాంటి పక్షపాతానికి తావుండదని పేర్కొన్నారు. కావునా అన్నదాతలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొణతాల అప్పలరాజు,మారిశెట్టి భాస్కరరావు,బుద్ద మహాలక్ష్మి నాయుడు,కర్రి సన్యాసప్పారావు,సూరిశెట్టి రాముడు,కర్రి మల్లేశ్వరరావు బుద్ధ శ్రీను బొడ్డేడ శ్రీను బొడ్డేడ నూకరాజు కాండ్రేగుల జోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఈ తరం యువతకు ఆదర్శనీయం.. అల్లూరి సీతారామరాజు

### -జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్



కడప, జూలై 4 (తరణం బ్యూరో) : స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయం అని.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ పేర్కొన్నారుగురువారం కలెక్టర్ స్పందన హాలులో స్టెప్ మరియు పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ తో పాటు.. స్టెప్ సీఈవో సాయి గ్రేస్, డిటిసి మీరా ప్రసాద్, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖాధికారి, మల్లికార్జున లు ముఖ్య అతిథులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... నేటి సమాజానికి.. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శణీయం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల



త్యాగాలను మరువరాదని, ఆయన ధైర్య సాహసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.భారత స్వాతంత్ర్య చరిత్రలోహెఅల్లూరి సీతారామరాజుహెఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, అందుకోసం తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా వనరులతో హెబ్రిటీషుహెసామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ప్రతి ఏడాది జులై 4వ తేదీని అల్లూరి సీతారామరాజు జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిండం అభినందనీయం అన్నారు. అంతకుముందు సమావేశానికి ఆహాజరైన ముఖ్య అతిథులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నఎమ్మెల్యే .

### పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, జూలై 4(తరణంవిలేఖరి) కమలాపురంమండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామంలో వెలిసిన ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయాలతో పండితులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు టిడిపి నాయకులు ఎమ్మెల్యేను,యువ నాయకులకు పుత్తా లక్ష్మి రెడ్డిని ఘనంగా సత్కరించారు..

# శ్రీ కోదండరామని సన్నిధిలో యోగా గురువు



ఒంటిమిట్ట జూలై 4 తరణం విలేఖరి రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయమును తిరుపతికి చెందిన ప్రఖ్యాత యోగ గురువు ఏకశిలపై వెలిసిన సీతా రామలక్ష్మణ మూర్తులను గురువారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వీణా రాఘవాచార్యులు, టీటీడీ సిబ్బంది ఆలయం మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.ఏకశిలపై వెలసిన సీతారామలక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అర్చకులు రంగ మంటపం నందు వారికి శాలువా కప్పి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో యోగా సిబ్బంది, టిటిడి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి మహోజ్వల శక్తి

### అల్లూరి దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

అన్నమయ్య జూలై 4 (తరణం బ్యూరో)స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులకు అండగా నిలిచి.. బ్రిటీషుహెసామ్రాజ్యమనే




మహా శక్తిని ఢీకొన్నాడని, ఆయన చూపిన ధైర్యం తెగువ భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారాయణ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ ఏఓ గోవింద్ సింగ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్లకు బైకులు ఇవ్వద్దు

### -కడపజిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ జిల్లాఅధ్యక్షుడు మామిళ్ళ నరసింహులు.



కడప, చిన్న చౌక్, జులై -04-(తరణం విలేఖరి)-కడపలో మైనర్లు బైక్ లు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారని, తల్లితండ్రులు వారికి వాహనాలు ఇవ్వొద్దని అని కడపజిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ జిల్లాఅధ్యక్షుడు మామిళ్ళ నరసింహులు (చంటి) విజ్ఞప్తి చేశారు. యువతకు, తల్లిదండ్రులకు నగర ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకుండా వారి భవిష్యత్తుకోసం తల్లిదండ్రులు ఆలోచించాలని సూచించారు. ప్రతిరోజు డ్రైవింగ్ చేస్తున్న పిల్లలకు సంబంధించి పోలీసులు పట్టుకొని అధికమైన చలాన్లు విధిస్తున్న సందర్భంలు చాలా ఉన్నాయని తెలిపారు. చాలా కుటుంబాల ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మైనర్లకు బైకులు ఇవ్వవద్దని మామిళ్ల నరసింహులు వారికి విన్నవించారు. అధికమైన జరిమానా లేకుండా మైనర్ డ్రైవింగ్ నిబంధనలను ఉల్లంఘించిన వాళ్లకు మొదట కౌన్సిలింగ్ ఇవ్వాలని జిల్లా అధికారులను ఆయన కోరారు.

# ప్రైవేటు పాఠశాలలలో స్టేట్ సిలబస్ తప్పనిసరి

### ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి జి వెంకటసుబ్బయ్య



ఒంటిమిట్ట జూలై 4 తరణం విలేఖరిఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రైవేటు పాఠశాలల్లో కేవలము స్టేట్ సిలబస్ అమలుకు అనుమతులు ఉన్నాయని, సీబీఎస్ఈ సిలబస్ కు అనుమతులు లేవని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్య, అన్నారు. ఆయన గురువారం ఒంటిమిట్ట మండల పరిధిలోని సాయి ప్రైవేటు స్కూలును తనిఖీ చేశారు. సీబీఎస్ఈ సిలబస్ అంటూ విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెట్టే ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తప్పమన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఇలాంటి సమస్యలు ఉన్న పాఠశాలలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఇలాంటి మాటలను విద్యార్థులు తల్లిదండ్రులు విని మోసపోవద్దని మండల పరిధిలోని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు.

# విశ్రాంత ఉపాధ్యాయు రాలు మృతి .



కమలాపురం, జూలై 4(తరణం విలేఖరి) కమలాపురం పట్టణంలో నివసిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయు రాలు చెప్పలి సుభాషి ణి (75) అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె ఉపాధ్యాయురాలుగా 1976 సంవత్సరం లో కమలాపురం పట్టణం లోని పాతబస్టాండ్ వద్ద ఉన్న మెయిన్ స్కూల్ నందు ఉపాధ్యాయురాలుగా విధులు ప్రారంభించిన ఆమె అదే స్కూల్లో 22 సంవత్సరాలు పాటు విధులు నిర్వహించా రు.అనంతరం పట్టణంలోని బీడీ కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాల నందు ఐదు సంవత్సరాలలో పాటు అలాగే వీరపునాయుని పల్లి మం, అలిదేన ఓబాయపల్లి గ్రామంలో రెండు సంవత్సరాలు పాటు తమ విధులు నిర్వహించి అదే గ్రామంలో 2007 సంవత్సరంలో పదవీ విరమణ పొందారు.పదవీవిరమణ అనంత రం కమలాపురంలో విశ్రాంతి తీసుకుంటు న్న చెప్పలి సుభాషిని (75) గారు. అనారోగ్య కారణాలతో హైదరాబా దులో ఉ న్నటువంటి తన కుమారుడి వద్ద విశ్రాంతి తీసుకుంటూ అక్కడే చికిత్స పొందు తూ నేడు ఆకస్మికంగా మృతి చెందారు. వారి మృతికి పట్టణంలోని పూర్వ విద్యార్థులు, పలువురు శ్రేయోభిలా షులు, బంధువులు తమ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.